2023, మార్చి నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

.....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 3

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

### చైర్మెన్ గారి సందేశం



**ప్రియమైన లయన్స్ మిత్రులకు నమస్కారం**

ముచ్చటగా మార్చి మూడవ సంచికతో మీ ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ మాసంలో 1127 కంటి ఆపరేషన్లు నిర్వహించి మంచి రికార్డును పొందుపర్చుకోవడం సంతోషంగా ఉంది. అలాగే ఈ మాసంలో ఆల్ ఇండియా రేడియో ఆహ్వానం మేరకు రేడియోలో ఇంటర్వ్యూ ఇవ్వడం చాలా సంతోషించదగిన విషయం. బహుశా ఇప్పటివరకు మన ఆసుపత్రికి కానీ MD320లో కాని ఇలాంటి అవకాశం వచ్చినట్టు నేను వినలేదు. అలాగే గత అక్టోబర్ 31న మనం 124 కంటి ఆపరేషన్లు నిర్వహించినందుకుగాను వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ నందు పేరు నమోదు కావడం మన ఆసుపత్రికి మరియు MD320లో కూడా ప్రథమం మరియు మన ఆసుపత్రిలో మన వద్ద పనిచేస్తున్న డాక్టర్లకు CME నిర్వహించడం కూడా మన ఆసుపత్రిలో మరియు మన MD320లో మెదటిసారి. ఇలాంటి ప్రగతిని ఈ మాసంలో సాధించడం అభినందించదగ్గ విషయం. ఇందుకు బాధ్యులు అయిన డాక్టర్లకు మరియు సిబ్బందికి అభినందనలు.

మీ

**(లయన్ కొండా వేణు మూర్తి)**

చైర్మన్- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,

డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.

Email: kvm5678@gmail.com

Mobile: 63097 20222

### లయన్ మిత్రులకు స్వాగతం

తమసోమా జ్యోతిర్గమయా పాఠకులకు స్వాగతం. కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢేకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి సేవలను మీ ముందుకు తీసుకురావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగా వెలువరిస్తున్న ఈ మ్యాగజైన్‌ను ఆదరిస్తున్నందులకు ధన్యవాదములు.

గతంలో తెలియజేసిన విధంగా మా యొక్క సేవలను విస్తృతపరచడంలో భాగంగా మీ యొక్క సలహాలు, సూచనలు, సహాయ సహకారాలు అందించాలని కోరుచున్నాము. మా యొక్క డాక్టర్ల బృందం మరియు ఇతర సిబ్బంది ఎల్లవేళలా పేషెంట్లకు అన్ని రకాల సేవలందిస్తూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఎంతో శ్రమిస్తున్నారు.

ఇటీవలే ప్రారంభించిన మా నూతన నేత్ర వైద్య సేవలైన డయాబెటీస్ రెటినోపతి, గ్లకోమ మరియు మెల్లకన్ను చికిత్సలకు మంచి స్పందన లభిస్తున్నది. ఈ సేవలపై ప్రజలలో మరింత అవగాహన తేవాల్సిన అవసరముంది. వీలయినంత ఎక్కువ మందికి ఈ నూతన సేవలపై సమాచారం అందేలా చేయండి.

గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఒకే రోజు 124 కంటి ఆపరేషన్లు చేసినందుకుగాను, లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. మాఢేకర్ ఉదార కంటి ఆసుపత్రి పేరు వండర్ బుక్ అఫ్ ఇంటర్నేషనల్ నందు నమోదు కాబడినందుకు మనందరం గర్వించాల్సిన విషయం.

ప్రతి నెల గ్రామీణ ప్రాంతాలలో క్యాంపులు నిర్వహించడానికి మన ఆసుపత్రి సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉన్నారు. ముఖ్యంగా లయన్స్ క్లబ్ అధికారులు క్యాంపులు నిర్వహించడానికి ముందుకు రావాలని కోరుకుంటున్నాము.

అంధత్వాన్ని నిర్మూలించడంలో మనమంతా చేయి చేయి కలుపుదాం అని తెలియజేస్తూ సెలవు.

మళ్ళీ వచ్చే సంచికలో కలుద్దాం...

# నేత్రవైద్య నిపుణులు
# డాక్టర్ శ్వేత గారితో ముఖాముఖి

**నమస్తే డాక్టర్ శ్వేత గారు.**

నమస్తే

డాక్టర్ శ్వేత గారు తమసోమా జ్యోతిర్గమయా పాఠకులకు మీ గురించి క్లుప్తంగా తెలియజేయండి.

ముందుగా తమసోమా జ్యోతిర్గమయా పాఠకులకు నమస్తే.

మా ఊరు వరంగల్. మా నాన్న గారు ఆంధ్రా బ్యాంకులో మేనేజర్‌గా పనిచేశారు. నేను MBBS విజయవాడలో చేశాను. PG కూడా అక్కడే చేశాను. PG తర్వాత వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కరీంనగర్‌లో రెండు సంవత్సరాల పాటు పనిచేశాను. తర్వాత లయన్స్ హాస్పిటల్‌లో చేరాను. నేను ఇక్కడికి చేరి 8 సంవత్సరాలు అవుతుంది. నాకు డా. వంశీకృష్ణ రావు గారితో 2011లో పెళ్లి అయింది. మావారు చెల్మెడ మెడికల్ కాలేజీలో ENT సర్జన్‌గా మరియు ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. మాకు ఇద్దరు పిల్లలు,సాన్వి మరియు కృతి.

ఈ ఆసుపత్రి కి మీరు ఎందుకు రావడం జరిగింది? అంటే ప్రైవేట్‌లో ఎక్కువ అవకాశాలు ఉంటాయి కదా?

ముఖ్యంగా ఈ హాస్పిటల్ సేవా సంస్థచే నడుపుతుండడం ఒక కారణమైతే రెండవది ఇక్కడ సర్జికల్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి ఎందుకంటే ఇక్కడికి రకరకాల పేషెంట్లు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో మాకు ఎక్కువ ఆపరేషన్లు చేసే అవకాశాలు వస్తాయి. దాంతో ఎక్కువ అనుభవంతో పాటు నైపుణ్యం సంపాదించుకోవడానికి అవకాశం ఉంటుంది. అంతే కాకుండా మేము చేసే సేవలు ఎక్కువ శాతం పేద ప్రజలకు ఉంటాయి కాబట్టి మాకు అదొక సంతృప్తి ఉంటుంది.



డాక్టర్ గారు ఇక్కడ మీ స్పెషలైజేషన్ ఏమిటి?

నా స్పెషలైజేషన్ Phaco సర్జరీస్. నేను ఇక్కడికి వచ్చాక Phaco Fellowship చేసి దాంట్లో ప్రావీణ్యత సంపాదించాను.

Phaco సర్జరీలు అంటే ఏమిటి?

ప్రతి మనిషి కంట్లో ఒక అద్దం (Lens) ఉంటుంది. ఆ అద్దం (Lens) పైన ఒక పొర వస్తుంది. ఈ పొర రావడం వలన చూపు మందగిస్తుంది. ఈ పొరను తొలగించి కృత్రిమ అద్దం అమర్చడం ద్వారా చూపును పునరుద్ధరిస్తాం. అయితే ఈ పొరను మామూలుగా చేతితో తీస్తే సుమారు 8mm వరకు కట్ చేస్తారు. అదే మెషీన్‌తో అయితే కేవలం 2 mm మాత్రమే కట్ అవుతుంది. ఇలా మెషీన్‌తో చేసే సర్జరీలను Phaco సర్జరీలు అంటారు. Phaco సర్జరీ మెషీన్‌తో చేస్తాము కాబట్టి పేషెంటుకు  నొప్పి ఉండదు మరియు ఎలాంటి కుట్లు వేయడం కూడా ఉండదు. అంతే కాకుండా కంటికి పట్టి కూడా వేయడం జరుగదు. Phaco సర్జరీ ద్వారా ఆపరేషన్ చేస్తే కంటి అద్దాలపై ఆధారపడడం తగ్గుతుంది. అలాగే Phaco సర్జరీ చేస్తే దూరం మరియు

దగ్గరి చూపుకు సంబందించిన అద్దం (Multifocal Lens) వేస్తాము. అదే చేతితో చేసినవైతే కేవలం దూరపు చూపునకు సంబందించిన అద్దం (Lens) వేస్తాము. వాళ్ళకు దగ్గరి చూపు కావాలంటే తప్పనిసరిగా కంటి అద్దాలు వాడాల్సివస్తుంది.

మేము వేసే అద్దం (Lens) కూడా చాలా క్వాలిటీ ఉన్నవి వేస్తాము మరియు అధునాతనమైనవి మాత్రమే వాడతాము. బయట మంచి కార్పొరేట్ హాస్పిటల్‌లో వేసేవాటికన్నా ఏ మాత్రం తీసిపోని విధంగా మా అద్దాలు (Lens) ఉంటాయి. బయటికన్నా చాలా తక్కువ ఖర్చుతో, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుంది. ఇక్కడ మేము పేషెంట్లకు ఉత్తమమైన వైద్యం అందించాలనే లక్ష్యంగా పని చేస్తాము.

### కళ్ళల్లో ఈ పొర రావడం అనేది ఎలా జరుగుతుంది?

మన వయస్సు రీత్యా పొర రావడం జరుగుతుంది అంటే సుమారుగా 60 సంవత్సరాలు దాటిన వారికి వచ్చే అవకాశం ఉంటుంది మరియు డయాబెటీస్ ఉన్నవాళ్లకు ఇది తొందరగా వచ్చే అవకాశం ఉంటుంది.

### ఈ పొర వచ్చిందని ఎలా గుర్తించవచ్చు?

సాధారణంగా కంటిచూపు మందగిస్తే కంటి అద్దాలు వాడతాము. అద్దాలు వాడినప్పటికీ చూపు మసకగా కనిపించినట్లయితే పొరవచ్చిందని గుర్తించాలి. పొర వచ్చినప్పుడు ఎటువంటి అద్దాలు వాడినా మసకగానే కనిపిస్తుంది. వెంటనే కంటి డాక్టరుకు చూపించుకోవాలి.

### ఒకవేళ పొర వచ్చినప్పటికీ ఎక్కువ రోజులు అద్దాలతోనే సరిపెట్టుకుంటే ఏమైనా అవుతుందా?

పొర ముదిరితే అది పగిలిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి సందర్భాలలో అన్ని రకాల అద్దాలు (Lens) వేయలేము. ఇక్కడ అలాంటి పేషెంట్లు కూడా ఎక్కువగానే వస్తారు. ఎందుకంటే వారికి సరియైన అవగాహన లేక అశ్రద్ధ చేసి పూర్తిగా చూపు మందగించిన తర్వాత ఇక్కడికి వస్తారు. మేము అలాంటి వారికి కూడా చూపును పునరుద్ధరిస్తాము.

### చిన్న పిల్లల్లో ఎలాంటి సమస్యలు వస్తాయి? వాటి నివారణ ఎలా?

చిన్న పిల్లలో ముఖ్యంగా Sight సమస్య వస్తుంది ఎందుకంటే సాధారణంగా ఈ రోజుల్లో పిల్లలు ఇంట్లో ఒక రూములోనే ఉంటున్నారు. అలాగే ఎల్లప్పుడు మొబైల్ లేదా TV చూడడం మరియు పుస్తకాలు అతి దగ్గరగా పెట్టుకొని చదవడం లాంటివి చేస్తుండడం వలన వారికి దూరం వస్తువులు చూసే అవకాశం లేకుండా పోతుంది. పిల్లలు బయట ఆడుకున్నట్లయితే వారు దూరం వస్తువులు చూసే అవకాశం వస్తుంది. మనం ఎక్కువ శాతం కనీసం ఆరు మీటర్లకన్నా ఎక్కువ



దూరం చూసినప్పుడే వారి చూపు సరిగా ఉంటుంది. చదివేటప్పుడు పుస్తకం కనీసం 40 సెంటీమీటర్ల దూరం ఉండేటట్లు చూసుకోవాలి. TV చూసినట్లయితే TV సైజు కన్నా 6 రెట్లు ఎక్కువ దూరం నుండి చూడాలి. అలాగే రోజులో కనీసం ఒక గంట నుండి గంటన్నర సేపు బయట ఆడుకోనివ్వాలి. అప్పుడే పిల్లల్లో Sight సమస్య రాకుండా చూసుకోవచ్చు.

ఒక్కోసారి సమస్య చిన్నప్పుడే వస్తే అది వారికి చూపు సమస్య ఉన్నట్లు వారికి తెలియదు ఎందుకంటే వారికి మసకగా కనిపించినప్పటికీ అదే సరియైనదని అనుకుంటారు. ఆరు నెలలు లేదా ఏడాదికొకసారైనా కళ్లను పరీక్ష చేయించినట్లయితే కొంతవరకు సమస్య

ముదిరిపోకుండా చూసుకోవచ్చు. పిల్లలకు సమస్య ఉన్నా లేకున్నా అప్పుడప్పుడు సాధారణ పరీక్ష చేయించినట్లయితే చూపు సమస్య రాకుండా చూసుకోవచ్చు.

అలాగే కొంత మంది పిల్లల్లో మెల్లకన్ను సమస్య ఉంటుంది. ఇక్కడ మెల్లకన్నుకు కూడా చికిత్స ఇస్తున్నాము.

## కంటి చూపు పూర్తిగా పోయిన వారికి వైద్యం అందించి చూపును ప్రసాదించవచ్చా?

అంటే అది సందర్భాన్ని బట్టి ఉంటుంది ఒకవేళ అది



పొరవల్ల అయితే తప్పకుండా చూపును పునరుద్ధరిస్తాము. BP వల్ల కానీ లేదా మధుమేహం వల్ల కానీ వస్తే పునరుద్ధరించవచ్చు కానీ కొన్ని చూపు సమస్యలు నరాలకు సంబంధించినవయితే తిరిగి చూపును పునురుద్ధరించడం కుదరదు. అన్నిటికన్నా ఒకటి చెప్పేదేమిటంటే చికిత్స కన్నా నివారణ ఉత్తమం. ఎప్పుడైతే చూపు తగ్గుతుందో వెంటనే డాక్టరును సంప్రదించడం ముఖ్యం.

## అలాగే వయసు పైబడిన వారు ముసలివాళ్లకు కంటి పరిరక్షణకై మీరిచ్చే సలహా ఏమిటి?

పొర రావడం అనేది వయసు రీత్యా అనివార్యం. దానిని ఆపడం కుదరని పని. ఇది సర్వసాధారణమైనది. మనం చేసేదేమిటంటే BP మరియు డయాబెటీస్‌ను నియంత్రణలో ఉంచుకోవాలి.

ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఒకసారి రెటీనా, గ్లకోమా మరియు సాధారణ కంటి పరీక్షలు చేయించుకోవాలి.

## ఎలాంటి సందర్భాలో నేత్ర వైద్యున్ని సంప్రదించాలి?

కంటి చూపుకు సంబందించి ఎటువంటి సమస్య అయినా  గుర్తించిన వెంటేనే అశ్రద్ధ చేయకుండా డాక్టరును సంప్రదించాలి. స్వంత నిర్ణయాలు తీసుకోకూడదు.

## చివరగా పేషెంట్లకు మీరు అందించే సలహాలు సూచనలు ఏమిటి?

సాధారణంగా కళ్ళు అనేవి చాలా సున్నితమైనవి కాబట్టి కంటి సమస్యలను డాక్టరు గారితోనే పరీక్ష చేయించుకోవాలి. కంటి అద్దాలు కేవలం డాక్టరు సలహాపైనే వాడుకోవాలి, ఆప్టికల్ షాపులలో పరీక్ష చేయించుకొని వాడకూడదు. కంటి సమస్యలకు మెడికల్ షాపులలో సంప్రదించి మందులు వాడకూడదు. కంట్లో  ఏదయినా పడితే వెంటనే కంటి డాక్టరును సంప్రదించాలి

## మా పాఠకులకు కంటి సమస్యలపై చాలా చక్కగా వివరించినందులకు థాంక్యూ డాక్టర్ శ్వేత గారు.

# రేకుర్తి కంటి ఆసుపత్రికి
# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ అవార్డు



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢేకర్ ఉదార నేత్ర ఆసుపత్రికి గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఒకే రోజు 124 కంటి ఆపరేషన్లు చేసినందుకుగాను, కంటి ఆసుపత్రి పేరు వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ నందు నమోదు కాబడింది. ఇట్టి సర్టిఫికెట్‌ను గౌరవనీయులు గంగుల కమలాకర్ గారు, పౌర సరఫరాలు మరియు వెనుకబడిన తరగతుల మంత్రివర్యులు, మార్చి 23, 2023 రోజున ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి మరియు వైస్ చైర్మన్ చిదుర సురేష్ గార్లకు ప్రధానం చేసారు. ఈ సందర్భగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఆసుపత్రిలో జరుగుతున్న సేవలను అభినందించారు. త్వరలోనే ఆసుపత్రిని సందర్శిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జివి రామకృష్ణరావు గారు, టీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మరియు చల్లా హరి శంకర్ టీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ టౌన్ అధ్యక్షులు పాల్గొన్నారు. చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ ఆసుపత్రి సేవలను ముఖ్యంగా రెటీన, గ్లకొమా మరియు మెల్ల కన్ను సేవలను వినియోగించుకోవాలని కోరారు.





*Dear Venu Murthy garu,*

I am extremely happy of your Chairmanship of running Karimnagar Eye hospital. I am doubly happy of seeing that you are taking care of retina glaucoma patients.

I know you from the time of your for more than 30 years and you have inspired me by your silent calm and unassuming way of doing things.

I know the amount of work you did during your Region Chairman ship and Governorship.

Now that you are dedicated full time for the cause of service through the Eye Hospital.

I wish you and the Hospital to grow strength to strength and create happiness for those in need and bring laurels to your Dist, Multiple and the organization but more importantly for your family.

My best wishes are always with you in all your future Endeavour.

**KG Ramakrishna Murthy**

Past International Director

మార్చి 14వ తేదీన మన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాధెకర్ ఉదార కంటి ఆసుపత్రి చైర్మెన్ లయన్ కొండ వేణుమూర్తి గారు ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్ వారి పిలుపు మేరకు స్టూడియోకు వెళ్ళి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.
పేద ప్రజలకు ఆసుపత్రి అందిస్తున్న నేత్ర వైద్య సేవల గురించి ప్రజలకు వివరంగా తెలియజేయడం జరిగినది.





లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాధెకర్ ఉదార కంటి ఆసుపత్రి, ప్రజలకు ఉచిత నేత్రవైద్య సేవలు అందిస్తున్న విషయం మీకు విదితమే. అందులో భాగంగా రోగులను చేరవేయడానికి మరొక నూతన బస్సు అవసరం ఉన్న దృష్ట్యా 16వ మార్చి 2023 రోజున కరీంనగర్ డివిజన్ LICSDM గారిని కలిసి ఒక నూతన బస్సును ఉచితంగా అందించాలని కోరడం జరిగినది. చైర్మెన్ కొండా వేణుమూర్తి గారు పూర్వ గవర్నరు LIC డెవలప్‌మెంటు ఆఫీసరు అయిన లయన్ అనంతుల శివ ప్రసాద్, LIC డెవలప్‌మెంటు ఆఫీసరు అయిన లయన్ వాసుదేవ రెడ్డి, మరియు ఆసుపత్రి కోశాధికారి లయన్ బొమ్మ పవన్ గార్లతో కలిసి ఈ సందర్భంగా బస్సు కొరకు ఒక వినతిపత్రం అందజేయడం జరిగినది.

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి,ఎప్పటికప్పుడు నూతన వైద్య పరికరాలను సమకూర్చుకుంటూ రోగులకు అధునాతనమైన నేత్ర వైద్య సేవలందిస్తూ వస్తున్నది. అంతే కాకుండా వైద్య సేవలలో మరిన్ని మెళకువలు నేర్చుకోవడానికి CME కార్యక్రమం, అనగా Continuing Medical Education కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమలో ఆసుపత్రిలో సేవలందించే డాక్టర్లందరూ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల డాక్టర్లు తమ సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగినది.









# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.



# ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

## ఏప్రిల్ / మే నెలలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | |
|---|---|
| గ్లకోమా సేవలు | ఏప్రిల్ 6 |
| రెటీనా సేవలు | ఏప్రిల్ 13 |
| మెల్లకన్ను సేవలు | మే 2 |
| గ్లకోమా సేవలు | మే 4 |

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢెకర్ ఉధార కంటి ఆసుపత్రి ప్రజలకు చేరువగా గ్రామాలలో కంటి పరీక్ష క్యాంపులు నిర్వహించి పేద ప్రజలకు సేవలు చేస్తున్నది. అలాగే ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు కూడా మా సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యంతో లయన్ గుండోజు లక్ష్మయ్య, మంకమ్మతోట లయన్స్ క్లబ్, గారికి పాఠశాలలలో కంటి పరీక్ష క్యాంపులను నిర్వహించే బాద్యతను అప్పగించడం జరిగినది. ఇట్టి బాద్యతను వారు చక్కగా శ్రద్దతో, బాద్యతగా నిర్వహిస్తూ వస్తున్నారు. వారి ఆద్వర్యంలో ఇప్పటివరకు కరీంనగర్‌లోని వివిద ప్రభుత్వ పాఠశాలలలో సుమారు 3100 విద్యార్థులను పరీక్ష చేయగా అందులో కంటి సమస్యలున్న 483 మంది విద్యార్థులకు ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగినది.



ఎంతో విలువైన వారి సమయమిచ్చి విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించిన లయన్ గుండోజు లక్ష్మయ్య గారికి ప్రత్యేక ధన్యవాదములు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్
## డా.భాస్కర్ మాడ్డెకర్ ఉధార కంటి ఆసుపత్రి
## ప్రజలకు చేరువగా నిర్వహించిన నేత్ర వైద్య శిభిరాల సమాచారం

### 3 మార్చి

మార్చి 3వ తేదీన కరీంనగర్ మరియు మంథని లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు నేత్రజ్యోతి పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి వారిలో కంటి చూపు సమస్యను గుర్తించిన 29 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

### 4 మార్చి

మార్చి 4వ తేదీన కరీంనగర్ మరియు లక్సెట్టిపేటలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 45 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

### 6 మార్చి

మార్చి 6వ తేదీన కరీంనగర్ మరియు లక్సెట్టిపేటలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 35 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరిగినది.

### 8 మార్చి

మార్చి 8వ తేదీన కరీంనగర్ మరియు లక్సెట్టిపేటలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 45 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా వైద్యచికిత్స, కంటి అద్దాలు మరియు మందులు ఇవ్వడం జరిగినది.

## 10 మార్చి

మార్చి 10వ తేదీన ఎలిగేడు గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం తో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి ఇద్దరికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

మార్చి 10వ తేదీన కరీంనగర్ సలాంపుర, హిందూపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేత్రపరీక్ష శిభిరం నిర్వహించడం జరిగినది. 35 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో ఒక విద్యార్థికి సమస్యను గుర్తించడం జరిగినది. అతనిని చికిత్స కోసం రేకుర్తి ఆసుపత్రికి పంపించి ఉచిత వైద్యం అందించడం జరిగినది.





## 11 మార్చి

మార్చి 11వ తేదీన గంగాధరలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 44 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 13 మార్చి

మార్చి 13వ తేదీన కోరుట్ల క్లబ్ వారు గుర్తించి పంపిన 11 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 17 మార్చి

మార్చి 17వ తేదీన హుజూరాబాద్ లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం తో పాటు నేత్రజ్యోతి పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 27 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనం లో రేకుర్తి లో కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స లు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 14 మార్చి

మార్చి 14వ తేదీన సుల్తానాబాద్‌లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు ఆఉపత్రికి నేరుగా వచ్చిన 7 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.



## 18 మార్చి

మార్చి 18వ తేదీన లక్సెట్టిపేటలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం తో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 38 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనం లో రేకుర్తి లో కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స లు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 20 మార్చి

మార్చి 20వ తేదీన ఆసుపత్రికి నేరుగా వచ్చిన 5 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనం లో రేకుర్తి లో కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స లు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 21 మార్చి

మార్చి 21వ తేదీన రామగుండంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు నేత్రజ్యోతి పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 17 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 24 మార్చి

మార్చి 24వ తేదీన అల్గునూర్ కరీంనగర్‌లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంలో నేత్ర పరీక్షలు నిర్వహించి 12 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.




## 25 మార్చి

మార్చి 25వ తేదీన అంతర్గాం తోపాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 26 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనం లో రేకుర్తి లో కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స లు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 27 మార్చి

మార్చి 27వ తేదీన మంథని మరియు కోరుట్ల లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం తో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 35 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనం లో రేకుర్తి లో కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స లు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 28 మార్చి

మార్చి 28వ తేదీన కరీంనగర్ మరియు లక్సెట్టిపేటలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంతో పాటు కంటి వెలుగు పథకం కింద నేత్ర పరీక్షలు నిర్వహించి 27 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది. వారికి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది.

## 31 మార్చి

మార్చి 31వ తేదీన మొగిలిపేట గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరంలో నేత్ర పరీక్షలు నిర్వహించి 22 మందికి చూపు సమస్యను గుర్తించి వారికి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించడం జరిగినది. వారిని లయన్స్ క్లబ్ వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగినది.




మొత్తంగా మార్చినెలలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరాలతో పాటు ఆసుపత్రికి నేరుగావచ్చిన పేదవారికి వారికి, కంటి వెలుగు పథకం కింద వచ్చినా వారికి మరియు నేత్రజ్యోతి పథకానికి మేము ఇచ్చిన పిలుపు మేరకు స్పందించి సహృదయంతో విరాళాలిచ్చిన వారి పేరుపైన చేసిన ఆపరేషన్‌లతో పాటు మొత్తం 361 ఉచిత ఆపరేషన్‌లు నిర్వహించాము. అంతే కాకుండా ఆసుపత్రికి వైద్యం కోసం నేరుగా వచ్చిన వారికి కేవలం నామమాత్రపు ఫీజుతో 759 మందికి ఆపరేషన్లు నిర్వహించడం జరిగినది. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీ ఆపాదించుకుంటూ, అధునాతనమైన మెషిన్లను సమకూర్చుకుంటూ, ప్రజలకు ఏ మాత్రం ఇబ్బందికలగకుండా కార్పొరేట్ వైద్యానికి ధీటుగా అందిస్తున్న మా వైద్య సేవలు ప్రజలలో మంచి గుర్తింపు లభించడంతో పాటు వారిలో కళ్ళల్లో కలిగే ఆనందం ద్వారా వచ్చే అనుభూతి మాటల్లో వర్ణించలేనిది. అందుకు మీరందిస్తున్న సహకారానికి ధన్యవాదములు

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

### MARCH PERFORMANCE

- Total OP saw: 3150
- Total outreach camps: 24
- Total surgeries performed: 1127
- Free surgeries: 368
- Payment surgeries:759

- A Total number of students screened: 3099(as of March)
- Students referred to an eye hospital for vision error:483 (School camps stopped in view of exams)
- Number of Retina OP: 112
- Number of OCTs: 45
- Number of injections given to retina patients: 8
- Number of Glaucoma patients: 32
- Number of VFA: 13
- Number of lasers: 7
- Number of squints OP: 4
- Number of squint surgery perform:-

**Konda Venu Murthy**
Chairman

కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మాఢెకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి మార్చి నెలలో 24 క్యాంపులను నిర్వహించడం జరిగినది. అందులో నేత్ర సమస్య గుర్తించిన 368 మందికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం జరిగినది.

అంతేకాకుండా నామమాత్రపు రుసుముతో 759 ఆపరేషన్లు నిర్వహించడం జరిగినది.

ఇవే కాకుండా కరీంనగర్‌లోని వివిద పాఠశాలలలో 54 విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అందులో చూపు సమస్యను గుర్తించిన ఒక విద్యార్థికి వైద్యం కోసం రేకుర్తిలోని నేత్రలయానికి తరలించడం జరిగినది.

ఏప్రిల్ నెలలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున పాఠశాల క్యాంపులకు నిలుపుదల చేయడమైనది.

మనం మొదలుపెట్టిన రెటీనా, గ్లకోమా మరియు మెల్లకన్ను సేవలకు కూడా మంచి స్పందన వస్తున్నది. మారి నెలలో 112 మంది రెటీనా పేషెంట్లు, 32 మంది గ్లకోమా పేషెంట్లు అలాగే 4 గురు మెల్లకన్ను పేషెంట్లకు వైద్య చికిత్సలు అందించడం జరిగినది. అలాగే ఉచితం కాకుండా నామమాత్రపు రుసుము చెల్లించిన వారు 759 మందితో కలిపి మొత్తం 1127 మంది పేషెంట్లకు చికిత్స చేయడం జరిగినది.







ఆసుపత్రికి వచ్చిన అవుట్ పేషెంట్లు





ఆపరేషన్ చేసుకున్న పేషెంట్లు మరియు వారితో వచ్చిన అటెండెంట్లు









ఆపరేషన్ తర్వాత డిశ్చార్జ్ అయ్యే ముందు కౌన్సిలింగ్ కోసం వేచిఉన్న పేషెంట్లు (photo-1 & 2)

# ట్రస్ట్ బోర్డు సభ్యులు



**కొండ వేణుమూర్తి**
చైర్మెన్



**చిదుర సురేశ్**
వైస్ చైర్మెన్



**యం. ప్రకాష్ హోల్ల**
కార్యదర్శి



**బొమ్మా పవన్ కుమార్**
కోశాధికారి


# ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు



**డా. టి. మురళీధర రావు**



**Er. కోల అన్నారెడ్డి**



**డా. ఎ. అనంత రెడ్డి**

# ఎక్స్ ఆఫీసియో ట్రస్టీలు



**పెద్ది విద్యాసాగర్**
క్లబ్ అధ్యక్షులు




**మెతుకు సత్యం**
కార్యదర్శి

# నేత్రజ్యోతి దాతల వివరాలు

మనం నేత్రజ్యోతి పథకం ప్రారంభించిన విషయం మీకు తెలిసినదే.
ప్రారంభించిన కొద్ది కాలానికే మంచి స్పందన వస్తున్నందులకు చాలా సంతోషం.
నేత్రజ్యోతి కింద వచ్చిన విరాళాల వివరాలు ప్రతినెల ఇక్కడ ప్రచురించడం జరుగుతుంది.

## మార్చి నెల దాతలు

| NAME | AMOUNT |
|---|---|
| Dr. Saikrishna | 2,000 |
| Mustyala Karunakar | 2,000 |
| K. Hima Sailaja W/o. K. Karan Reddy | 2,000 |
| JVN Reddy | 2,000 |
| Chinthala Mahesh | 2,000 |
| M. Jayavardhan Reddy | 2,000 |
| Dr. Nand Kumar | 2,000 |
| Lions Club of Karimnagar Manair | 10,000 |
| Sharvani Alco Brewaries | 1,01,016 |
| Gampa Sridevi W/O Gampa Venkat | 2,000 |



## Send your Donations...

**Our Account Details:**

**UBI A/c No. 328001011029695**

**IFSC: UBINO532801**

**For UPI Payments to 8978844677**